## ఆదివరాహ స్వామికి కొప్పుల ప్రత్యేక పూజలు

ఆదివరాహ స్వామికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల

కమాన్‌పూర్, మార్చి 17: మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆదివరాహ స్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, ఎంపీటీసీ-1 కోలేటి చంద్రశేఖర్, మాజీ ప్రజాప్రతినిధులు నీలం సరిత, కొండ వెంకటేష్, గుర్రం లక్ష్మీమల్లు, మేకల సంపత్, చిందం తిరుపతి, కొట్టె భూమయ్య, రాజ సాగర్, సాయికుమార్, నారాయణ, పొన్నం రాజేశ్వరి, బొమ్మగాని అనిల్‌గౌడ్, ఇనగంటి రామారావు, రాచకొండ రవి, పీట్ల గోపాల్, నీలం శ్రీనివాస్, గొడిశెల సంపత్, కిషన్, విజయ్, చందర్, లక్ష్మయ్య, సంపత్, గట్టయ్య, తిరుపతి, రవి, లింగస్వామి, రాజయ్య, లక్ష్మీరాజం, సునీల్, తిరుపతి, శ్రీనివాస్, సతీశ్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

### బీజేపీని గద్దె దించాలి

పెద్దపల్లి టౌన్, మార్చి 17: రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూస్తున్న బీజేపీని గద్దె దించాలని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ అన్నారు. పట్టణంలోని నందన గార్డెన్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎక్కువగా మాదిగలే ఉన్నారని, వారిని కాదని బీజేపీ గోమాసే శ్రీనివాస్‌కు టికెట్ ఇవ్వడం దారుణం అన్నారు. వివేక్ వెంకటస్వామి, అతని కుమారుడు వంశీకృష్ణకు ఏ రాజకీయ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వదన్నారు. పదవుల వివేక్ వెంకటస్వామి పార్టీలు మారారని గుర్తు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ టికెట్ గజ్జెల కాంతంకు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానా న్ని కోరారు. లేని పక్షంలో ఏఐసీసీ కార్యాలయం ముందు మాదిగ డప్పులతో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు పొన్నం సత్తయ్యగౌడ్, కుక్క చంద్రమౌళి, కల్లెపల్లి రవి, దూడ భూమయ్య, సముద్రాల అజయ్, గజ్జెల ఆనంద రావు, సుద్దాల లక్ష్మణ్, బబ్లూ, రవి, గణేశ్, కొమురయ్య, శ్రీశైలం, సాగర్, అంజయ్య, సందీప్, కాంతయ్య ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

రామగిరి, మార్చి 17: మండలంలోని నాగెపల్లి ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం స్థల పరిశీలన చేసినట్లు అంబేద్కర్ సంఘం నాయకులు గద్దల శంకర్, బాణేశ్ తెలిపారు. 2001లోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంఘం నాయకులు బోగే రాజారాం ఆధ్వర్యంలో భూమిపూజ కూడా చేసినట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు అనంతరం మార్కింగ్ ఇస్తామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారని, 20 ఏళ్ల తర్వాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు మోక్షం లభించినట్లు తెలిపారు. నాయకులు బడికెల శ్రీనివాస్, రేణికుంట్ల కొంరయ్య, కాదాసి రమేశ్, బూడిద సమ్మయ్య, దుర్గయ్య, కైలాస్, మాతంగి కుమార్, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు పాల్గొన్నారు.

# 45 సెంటర్లు..7,728 మంది విద్యార్థులు

- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

స్టడీ అవర్ లో చదువుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

పెద్దపల్లి కమాన్, మార్చి 17: నేటి సోమవారం నుంచి ఈ నెల 30 వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా 45 సెంటర్లు ఏర్పాటు చేయగా 7,728 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ మేరకు ఆదివారం డీఈవో డీ మాధవి వివరాలు వెల్లడించారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్ష మినహా అన్ని పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, సైన్స్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందన్నారు. సెంటర్లలో సీసీ కెమెరాలు అమర్చామని. డ్యూయల్ డెస్క్‌లను అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను అనుమతించబోమన్నారు. విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నదని చెప్పారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాల్ టికెట్, పరీక్షా ప్యాడ్లు, పెన్, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకురావాలన్నారు. విద్యార్థులు పరీక్ష పూర్తయ్యే వరకు సెంటర్‌ను వదిలి వెళ్లడానికి అవకాశం లేదని వెల్లడించారు. మాస్ కాపీయింగ్ పాల్పడ్డ విద్యార్థులను తదుపరి పరీక్షలకు అనుమతించబోమన్నారు.

### అంగన్‌వాడీల్లో పోషణ్ అభియాన్ పక్షోత్సవాలు

ఎలిగేడు, మార్చి 17: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, చేయించారు. వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

### క్రీడల్లో యువతకు ప్రోత్సాహం

రామగిరి, మార్చి 17: గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహం ఉంటుందని మాజీ జడ్పీటీసీ జీవీ రమణారెడ్డి అన్నారు. కల్వచర్లకు చెందిన చిట్టంపల్లి మహేశ్, సిరివెల్లి సామ్రాట్‌లు షటిల్ క్రీడా సామగ్రి కోసం జీవీఆర్ సేనను సంప్రదించగా, వెంటనే ఆయన స్పందించి క్రీడా సామగ్రి తెప్పించి జీవీఆర్ సేన సభ్యులు మేకల మారుతి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అనవేన కుమార్, అంజి రాజు, మెండె రాజశేఖర్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి సరకులు అందజేత

జ్యోతినగర్, మార్చి 17: ఎన్టీపీసీరి చెందిన ఉప్పులేటి మధునయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి శ్రీ సీతారామ సేవా సమితి రూ. 5వేల ఖరీదు చేసే వంట సరుకులను ఆదివారం అందజేశారు. ఇక్కడ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, గాండ్ల స్వరూప, మేడగోని స్వప్న, శేఖర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుపై ఆర్యవైశ్యుల హర్షం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

ఎలిగేడు, మార్చి 17: రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, చైర్మన్‌గా కాల్వ సుజాతను నియమించడంపై ఆరవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం మండలంలోని శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నివాసానికి వెళ్లి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీఎం త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎల్లంకి రాజేశం, తాటిపెల్లి సతీష్‌బాబు, ఉమ్మడి జిల్లా నాయకుడు మాడూరి మల్లేశం, మల్లాల రమణయ్య, తాటిపెల్లి రమేష్‌బాబు, పాత మారుతి, కేశెట్టి విద్యాసాగర్, నాగభూషణం, లక్ష్మన్ కుమార్, లింగమూర్తి, రవికుమార్, మల్లాల వేణుగోపాల్, గంప రాజశేఖర్, భాస్కర్, తిరుపతయ్య, శ్రీనివాస్, జనార్దన్, పృథ్వి, విక్రం, మణికంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి

నోటిఫికేషన్ జారీపై అభ్యంతరం తెలుపుతున్న ఎంపీపీ, రైతులు

రామగిరి, మార్చి 17: సింగరేణి సంస్థ రాజాపూర్ గ్రామానికి సంబంధించి 88.20 ఎకరాల భూమిని సేకరించడం కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని, చాలా యేళ్ల నుంచి ఆ గ్రామ రైతులు సింగరేణి సంస్థతో పోరాటం చేస్తున్నారని ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ డిమాండ్ చేశారు. గతంలో 708 ఎకరాల భూమిని సేకరిస్తున్నామని నోటిఫికేషన్ జారీ చేసిందని, రైతులు న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తే కోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చి అవార్డు రద్దయిందన్నారు. ఈ తరుణంలో సింగరేణి సంస్థ మళ్లీ 88.20 ఎకరాల భూమి సేకరిస్తున్నట్లు నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. భూసేకరణ జరిగితే సంస్థ నుంచి రాజాపూర్ గ్రామానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పుల్లెల కొమురయ్య, పుల్లెల సతీశ్, కాశెట్టి తిరుపతి, ఏలువాక సంపత్, కలవేన శ్రీకాంత్, మాటేటి రవి, నూనేటి లింగయ్య, కన్నూరి వెంకట్, రాయమల్లు, నరహరి, సంతోష్, చోటామియా, రైతులు పాల్గొన్నారు.

## ఓసీపీ-5ని సందర్శించిన మినిస్ట్రీ ఆఫ్ కోల్ అడిషనల్ సెక్రెటరీ

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీకి స్వాగతం పలుకుతున్న సీఎండీ

గోదావరిఖని, మార్చి 17: సింగరేణి జీడీకే-5 ఓసీపీని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ విస్మిత తేజ్ (న్యూఢిల్లీ) సింగరేణి సీఎండీ ఎన్.బలరాంలు సందర్శించారు. ఆర్జీ-1 రీజీయన్‌ను ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఓసీపీ-5 వద్ద మొక్కలు నాటారు. అనంతరం వ్యూ పాయింట్ సందర్శించి ఉపరితల గనికి సంబంధించి మ్యాప్‌ల ద్వారా క్వారీలోని అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో పని స్థలంలో జరుగుతున్న పని తెలుసుకున్నారు. భవిష్యత్‌లో చేపట్టబోతున్న ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోల్‌బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా సీఎండీ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు కంపెనీ చేపడుతున్న ప్రణాళికలు, రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు కంపెనీలో చేపడుతున్న నూతన సాంకేతికత, రానున్న రోజుల్లో కంపెనీలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలను వివరించారు. వారి వెంట డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ, ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఎస్ఓటు జీఎం రామ్మోహన్, చంద్రశేఖర్, అనిల్ గబాలె, శ్రీనివాస్, ఎస్ఓ వీరారెడ్డి ఉన్నారు.

### ఓసీపీ-3లో పర్యటన

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 17 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టును అడిషనల్ సెక్రటరీ మినిస్ట్రి ఆఫ్ కోల్ విస్మతాతేజ్ సందర్శించారు. ఆదివారం సంస్థ సీఅండ్ఎండీ బలరాం, డైరెక్టర్ (ఆపరేషన్) ఎన్‌వీకే శ్రీనివాస్‌తో కలిసి ఆమె ఓసీపీ-3 ప్రాజెక్టుతోపాటు సీహెచ్‌పీని సందర్శించారు. సీహెచ్‌పీ నుంచి బొగ్గు రవాణా జరుగుతున్న ఫ్రీ వేబీన్ వ్యాగన్ లోడింగ్ సిస్టమ్‌ను పరిశీలించి బొగ్గు రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ సూత్రాల అమలు, సంస్థలో చేపడుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం ఇతర అంశాలను సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) ఆమెకు వివరించారు. జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఇంజనీర్ నర్సింహరావు, సీహెచ్‌పీ ఇంచార్జీ సదానందం, సెక్యూరిటీ అధికారులు వీరారెడ్డి, షరిఫ్ మహమ్మద్ ఉన్నారు.

## రాష్ట్ర మినిమం వేజ్‌బోర్డు కమిటీ చైర్మన్‌గా జనక్ ప్రసాద్

జనక్ ప్రసాద్

గోదావరిఖని, మార్చి 17: సింగరేణి సంస్థలో ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఐఎన్టీయూసీకి నాయకత్వం వహిస్తున్న జనక్ ప్రసాద్‌కు రాష్ట్ర మినిమం వేజ్‌బోర్డు కమిటీ చైర్మన్ పదవి లభించింది. మూడు దశాబ్దాలకు పైగా కార్మిక రంగంలో విశిష్ట సేవలందించిన జనక్ ప్రసాద్‌ను గుర్తించి రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ పదవిని అప్పగించారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### బీసీలకు మంత్రిశాఖ ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి టౌన్, మార్చి 17: రాష్ట్రంలో 50 శాతం ఉన్నా బీసీలకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బీసీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆరే మహేందర్ కోరారు. పెద్దపల్లిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీసీ జనాభా ప్రతిపాదికన రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు 8 ఎంపీ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఉప ముఖ్యమంత్రితో పాటు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, బీసీ సబ్ ప్లాన్ కింద రూ. 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల పరిపాలనలో ఇచ్చిన మాటా నిలబెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

కమాన్‌పూర్, మార్చి 17: మండల కేంద్రంలో రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవాలు ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని గౌడ సంఘం నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని పిల్లిపల్లె గ్రామంలో గల రేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ సంఘం నాయకులు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 28 నుంచి ఏప్రిల్ 2వరకు ఉత్సవాలు ఉంటాయని వివరించారు. 28న పాల పొరకతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఏప్రిల్ 2న ఎల్లమ్మ బోనాల వేడుకలు ఉంటాయని తెలిపారు. గౌడ సామాజిక వర్గంతోపాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి16: 2024 -25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతి(ఇంగ్లిష్ మీడియం)లో ప్రవేశాలకు జిల్లాలోని గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మొత్తం 5 సీట్లు కాగా, లంబాడిలకు 3, గోండు/నాయక్ పోడులకు ఒకటి, ఇతరులకు ఒక సీటు కేటాయించినట్లు వివరించారు. 2017 జూన్ 1 నుంచి 2018 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రూ. 2 లక్షలు, రూరల్ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు ఉండాలని సూచించారు. కుల, ఆదాయ, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తును గెజిటెడ్ అధికారిచే అటెస్టడ్ చేసిన మార్చి 19 మధ్యాహ్నం 12 గంటల్లోగా కరీంనగర్ కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 9652118867లో సంప్రదించాలని సూచించారు.

### ఎస్సీ కమిషన్ సభ్యుడి సన్మానం

జ్యోతినగర్, మార్చి 17: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన వడ్డెపల్లి రాంచందర్‌ను పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, స్నేహితులు సన్మానించారు. ఎన్టీపీసీ వీఐపీ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేసి సన్మానించింది. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బూషిపాక సంతోష్ మహారాజ్ శాలువతో సన్మానిం చారు. ఇక్కడ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూని యన్ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈదునూరి రాజేశ్వర్, సభ్యులు రాచపల్లి సంపత్, రామంచి సాంబయ్య, బీ సార్యయ, జీ బిక్షపతి ఉన్నారు. ఎస్సీ కమిషన్ సభ్యుడిని కాలిసిన వారిలో బుర్ర శ్యామ్, తోకల రమేశ్, ఈదునూరి అశోక్, గాండ్ల శ్రీనివాస్, ఊట్ల కిరణ్, సుంకరి దేవేందర్, వడ్డెపల్లి క్రాంతికుమార్ ఉన్నారు. పెద్దపల్లి టౌన్, మార్చి 17: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచంద్రంను ఎన్టీపీసీ వీఐపీ గెస్ట్‌హౌస్‌లో దళిత సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిచారు. ఇక్కడ నాయకులు జాప సంపత్‌రెడ్డి, వడ్డేపల్లి తిరుపతి, సంటి శ్రీనివాస్, బొంకూరి సుభాశ్, బుర్ర తిరుపతిగౌడ్ ఉన్నారు.

కోల్‌సిటీ, మార్చి 17: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాచందర్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగపిండి ఆనంద్ సన్మానించారు. సింగరేణి సంస్థలో దళిత ఉద్యోగుల హక్కుల పరిరక్షణపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

### ప్రావిజనల్ మెరిట్ జాబితా విడుదల

పెద్దపల్లి, మార్చి16: జిల్లా వైద్య ఆరోగ్యే శాఖలో కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిపై 60 పోస్టులను భర్తీ చేసేందుకు సంబంధించిన ప్రోవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రదర్శించామని డీఎంహెచ్‌వో డా కే ప్రమోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే www.peddapalli.telangana.gov.inలో అందుబాటులో ఉందని వెల్లడించారు. జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్లు ఈనెల 20న సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని సూచించారు.

### పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కోల్‌సిటీ, మార్చి 17: గోదావరిఖని పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి 10 జీపీఏ సాధించే విద్యార్థులకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు సీఆర్‌పీఎఫ్ జవాన్ చిక్కలపల్లి మనోహర్ తెలిపారు. స్థానిక అనితా హైస్కూల్‌లో 1992-2003 లో చదివిన పూర్వ విద్యార్థులు ప్రోత్సాహకాలు అందజేసేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ ఉత్తీర్ణత పొందే విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తారని తెలిపారు. బాలికలకు రూ.2వేలు, బాలురకు రూ.15వందలు అందజేస్తారని తెలిపారు.

### ఎన్‌వైకే ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

రామగిరి, మార్చి 17: కరీంనగర్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖోక్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారుల జట్లు సెల్ నం.9912783243లో సంప్రదించి రిజిష్టర్ చేసుకోవాలని కోరారు.

## స్మార్ట్‌కిడ్స్ పాఠశాల వార్షికోత్సవం

మాట్లాడుతున్న రిటైర్డ్ జడ్జి నవీన్‌రావు

ధర్మారం,మార్చి17: మండల కేంద్రంలోని స్మార్ట్‌కిడ్స్ పాఠశాల 10వ వార్షికోత్సవం నిర్వహించారు. రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జి పానుగోటి నవీన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్ సచిన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బుధారపు రమాదేవి, కరస్పాండెంట్ బుధారపు మహేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

### విద్యాభివృద్ధికి కృషి

ధర్మారం,మార్చి17: మండలంలోని విద్యాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బొమ్మారెడ్డిపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాలులో ధర్మారం సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను జడ్పీటీసీగా ఉన్న సమయంలో 2008లో ధర్మారానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో పది చదివిన తర్వాత సాంకేతిక రంగంలో ఎదగటానికి గాను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సహకారంతోఈ ప్రాంతానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాయి మణికంఠ పాఠశాలను ఆంగ్ల మాధ్యమంలో ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్‌కు ధీటుగా నిర్వహించి తల్లిదండ్రులు మన్ననలు పొందటంతో ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా విప్‌ను ఎండీ జైన రమాదేవి,కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్‌ను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## కోటి ఆశలతో కువైట్‌కు..శవ పేటికలో ఇంటికి

ధర్మారం,మార్చి 17: కోటి ఆశలతో కువైట్ దేశానికి వెళ్లిన వ్యక్తి విగతజీవిగా శవపేటికలో ఇంటికి చేరాడు. బంధుమిత్రుల ఆశ్రునయనాల మధ్య శనివారం రాత్రి అంత్యక్రియలు చేశారు. పెద్దదిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబం దాతల ఆపన్నహస్తం ఎదురుచూస్తున్నది. వివరాలు..ధర్మారం మండలం నర్సింగాపూర్‌కు చెందిన దుడ్డెల లక్ష్మయ్య (56)కు భార్య లక్ష్మి, కూతురు లావణ్య, కొడుకు అనిల్ ఉన్నారు. బతుకు దెరువు కోసం పదేండ్లుగా కువైట్‌కు వెళ్తున్నాడు. అక్కడ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆరేండ్ల కిందట గ్రామానికి తిరిగివచ్చి బిడ్డ పెండ్లి చేశాడు. ఇందుకు రూ. 10లక్షల అప్పు తీసుకున్నాడు. ఏడాది తర్వాత కొడుకు పెండ్లి చేసి తిరిగి కువైట్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో రూ. 5లక్షల వరకు అప్పు తీర్చాడు. కొన్ని రోజుల క్రితం భార్యకు ఫోన్ చేసి ఇంటికి వస్తానని, ఇల్లు కడతానని చెప్పాడు. ఇంతలోనే గత మంగళవారం అక్కడ గుండెపోటుతో మరణించాడు. శనివారం ఉదయం మృతదేహం ఇంటికి చేరగా భార్య లావణ్య, కుటుంబీకులు బోరున విలపించారు. శనివారం బంధుమిత్రుల ఆశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. కాగా, నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు బద్దం అజయ్‌పాల్‌రెడ్డి దాతలు, ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాడు.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కోల్‌సిటీ, మార్చి 17: రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం గోదావరిఖని కోర్టు చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. నిరుపేద రెడ్డి కులస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో చింతల రాజిరెడ్డి, కంది రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బెంద్రం రాజిరెడ్డి, పాకాల గోవర్ధన్ రెడ్డి, చింతిరెడ్డి కొండల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మూల బాపురెడ్డి, సంపత్ రెడ్డి, కొండల్ రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, హరీశ్, ప్రవీణ్ తదితరులున్నారు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Ap